RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 125 | ఏప్రిల్ 9, 2025 | వెల : రూ.3-00



గంజాయి క్రయ.. విక్రయాల ముఠా అరెస్టు

4లో..





"దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడిన నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్తా..
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి"

# నేను కబ్జా చేయలేదు..!

- సాక్ష్యాదారాలతో నిరూపిస్తే గులాంగా పనిచేస్తా..
- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్

**వేద న్యూస్, హన్మకొండ :**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తనపై చేస్తున్న భూ కబ్జా ఆరోపణలను సాక్ష్యాదారాలతో నిరూపిస్తే వాళ్ళ ఇళ్లల్లో గులాంగా పని చేస్తానని, నిరూపించలేకపోతే వాళ్ళు తన ఇంట్లో గులాంగా పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ విసిరారు. నిజంగా తెలంగాణ పౌరుషం ఉంటే, ఒంట్లో చీము, నెత్తురు ఉంటే తన సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత మూడు, నాలుగు రోజులుగా బిఆరఎస్ పార్టీ దిన పత్రికలో, టీవీ ఛానల్ లో వచ్చిన వార్త కథనాలు, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేసిన అటవీ భూముల ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధర్మసాగర్ మండలం దేవునూర్, ముప్పారం, నారాయణగి గ్రామాలకు చెందిన రైతులు నన్ను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరారు. పట్టా భూములను అటవీ శాఖ ఆక్రమణపై రైతులతో కలిసి జిల్లా కలెక్టర్‌ని కలిసి రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖలతో జాయింట్ సర్వే చేసి హద్దులు నిర్ధారించి రైతులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందని

మిగతా 4వ పేజీలో..



## బాంబు పేలుళ్ల కేసులో ఐదుగురికి ఉరి శిక్ష..!

**వేద న్యూస్, హైదరాబాద్ :**

దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో గతంలో ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పునే తెలంగాణ హైకోర్టు ఖరారు చేసింది. పేలుళ్ల కేసులో దోషులుగా ఉన్న ఆ ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను సమర్థించింది. బాంబు పేలుళ్ల కేసులో దోషులుగా తేలిన ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు 2016లో ఉరిశిక్ష విధించింది. ఆ శిక్షను రద్దు చేయాల ని కోరుతూ దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు. దోషుల అప్పీల్ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ జరిపిన హైకోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. దోషుల పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు తెలిపింది. కాగా దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్‌లో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మరణించారు. 131 మంది గాయపడ్డారు.

ఈ పేలుడుపై సరూర్నగర్ పోలీసులు కేసు నమోదు చేసి, అప్పట్లో దర్యాప్తు ప్రారంభించారు. ఈ పేలుళ్ల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని భావించగా, కేంద్ర హోంశాఖ ఆదేశాలతో జాతీయ దర్యాప్తు సంస్థ రంగంలోకి దిగింది. హైదరాబాద్లో నమోదైన ఈ రెండు కేసులు ఎన్ఐఏకి బదిలీ అయ్యాయి. దర్యాప్తు ప్రారంభించిన ఎన్ఐఏ ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థ ఈ పేలుళ్లకు పాల్పడినట్లు గుర్తించింది. విచారణలో భాగంగా 157 మంది సాక్షులను విచారించారు. వారి నుంచి సేకరించిన ఆధారాలు ఎన్ఐఏ కోర్టుకు సమర్పించింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించింది. 2016 డిసెంబర్ 19న ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు వారికి జైలు శిక్ష, జరిమానాలతో పాటు ఉరిశిక్ష విధించింది. కాగా ఎన్ఐఏ కోర్టు తీర్పుపై నిందితులు అదే ఏడాది తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి హైకోర్టులో నిందితుల పిటిషన్ పై విచారణ జరుగుతోంది. నిందితులు అంతా ప్రస్తుతం పలు జైళ్లలో శిక్ష అనుభవిస్తున్నారు. మంగళవారం దీనిపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చి, వారు దాఖలు చేసిన అప్పీల్ ను డిస్మిస్ చేసింది. అయితే ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ ఇంకా పరారీలోనే ఉన్నాడు.



## బల్దియాలో మేయర్ ఆకస్మిక తనిఖీలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

బల్దియా ప్రధాన కార్యాలయంలో మంగళవారం నగర మేయర్ గుండు సుధారాణి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ఛాంబర్ కింది వైపున గల సెల్లార్ ఏరియాతో పాటు కార్యాలయంలోని ఇన్ వార్డ్ కంట్రోల్ రూమ్, ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్, జనన మరణ ధృవీకరణ సెక్షన్, పెన్షన్ సెక్షన్, అకౌంట్స్ సెక్షన్ లలో క్షేత్ర స్థాయిలో పర్యటించి జాబ్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.

అనంతరం అన్ని విభాగాల అధికారులతో మేయర్ సమావేశమై ఆకస్మికంగా తనిఖీలో గుర్తించిన ఇంజనీరింగ్ పనులు, పరిపాలన భవనాన్ని కలరింగ్ చేయాలని ఆదేశించారు. కార్యాలయంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని అన్నారు. సిటిజన్ చార్టర్ ఖచ్చితంగా అమలు చేస్తూ నగర ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు.

అనంతరం నిర్వహిస్తున్న కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ, నవీకరణ పనులను మేయర్ పరిశీలించి సమర్ధంగా నిర్వహించుటకు ఇంజనీరింగ్ అధికారులు,ఏజెన్సీ ప్రతినిధులకు మేయర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మా రెడ్డి, జే ఏ ఓ జగదీశ్వరి,సూపరిండెంట్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## 100 మీటర్లకు.. 15 నిమిషాల జర్నీ..!

- వరంగల్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ టు సీకేఎం హాస్పిటల్..
- వ్యాపారస్తుల అమానవీయ పోకడలతో ఇబ్బందులు
- రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణలతో అంబులెన్స్‌లకు దారి తిప్పలు
- ప్రసూతి ఆస్పత్రికి వెళ్లే పేషెంట్స్‌కూ కీలక సమయంలో ఇక్కట్లు
- చూసీ చూడనట్టుగా ట్రాఫిక్ పోలీసుల వ్యవహారం..!

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

'100 మీటర్లు జర్నీ చేయాలంటే సుమారు 15 నిమిషాలు పడుతుంది..' అది కూడా ఆస్పత్రికి వెళ్లాల్సిన దారిలో.. అవునండీ .. మీరు చదివింది నిజమే.. కనీసంగా ఆస్పత్రికి వెళ్లే దారిని ఆక్రమించకూడదనే ఆలోచన లేకుండా వ్యాపారస్తుల అమానవీయ పోకడలతో సదరు ఆస్పత్రికి వెళ్లే అంబులెన్స్‌లోని పేషెంట్స్, డ్రైవర్లు, జనం సతమతమవుతున్న పరిస్థితి నెలకొంటున్నది. ఈ సమయంలో రోడ్డు క్లియర్ చేయాల్సిన ట్రాఫిక్ పోలీసులు తమ విధులు మరిచి వ్యాపారుల వైపే మొగ్గు చూపుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. సదరు ట్రాఫిక్ పోలీసులు..వ్యాపారస్తుల నుంచి అందే ఆమ్యామ్యాల మత్తులో 'మానవీయత'ను మరిచారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### టార్గెట్ కోసమే సదరు ఎస్ఐ తనిఖీలు..!

ఒక మనిషి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం మానవత్వం.. చావు బతుకుల మధ్య ఆసుపత్రికి వెళుతున్న అంబులెన్స్‌కు దారివ్వడం మనిషి బాధ్యత.. అలా చేస్తే అంబులెన్స్ సమయానికి ఆస్పత్రికి వెళ్లి ఓ ప్రాణం నిలబడుతుంది. అందుకే సామాన్య జనం మాత్రమే కాదు.. సెలబ్రిటీలు..ప్రొటోకాల్ ఉన్న పొలిటీషియన్స్ సైతం..అంబులెన్స్ వెళ్తుంటే.. తమ వాహనాలను సైడ్‌కు తీస్తుంటారు. అలాంటిది వరంగల్ నగరంలో సీకేఎం ఆసుపత్రికి వెళ్లే రహదారిపై వ్యాపారస్తుల పోకడ దారుణంగా..అమానవీయంగా ఉంటోంది. అసలే అది ప్రసూతి ఆస్పత్రి మహిళలు అత్యవసర సమయంలో అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు వెళ్తూ ఉంటారు. వరంగల్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ నుంచి ఆసుపత్రికి సుమారు 100 మీటర్లు కూడా ఉండదు. కానీ ఆ 100మీటర్లు అంబులెన్స్ వెళ్లాలంటే కనీసం 15 నుంచి 20 నిమిషాలు

మిగతా 4వ పేజీలో..



## రాజన్న ఆలయ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం

ఉన్నత అధికారులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి :**

వేములవాడ రాజన్న ఆలయ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారము హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ విస్తరణ పనులపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఓఎస్డీ సోమరాజు సమక్షములో సమావేశము నిర్వహించి కమిషనర్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరైన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించి పలు నిర్ణయాలను తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 15 తేదిన కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆర్అండ్ బీ అధికారులతో పాటు కలిసి వేములవాడ ఆలయ పర్యటన చేయుటకు నిర్ణయించినారు. క్షేత్రస్థాయి పర్యటన చేసిన తదుపరి చివరి ప్లాన్ పైన తగు సూచనల విషయములో మరోసారి శృంగేరీ పీఠం వారి వద్దకు వెళ్ళుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ (సివిల్), ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ స్థపతి, దుర్గాప్రసాద్, ఆలయ ఈవో కే వినోద్,టి రాజేష్, రఘునందన్, శరత్ కుమార్, సురేష్ అర్చకులు దేవస్థానము వారు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో బిజేపీ వర్సెస్ ఎంఐఎం

## క్రాస్ ఓటింగ్ వైపూ ఆశలు



హైదరాబాద్ : హైదరాబాద్ స్థానిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పో లింగ్ అనివార్యమైంది. ఇప్పటి వరకు ఎం ఐ ఎం, కాంగ్రెస్ అవగాహనతో ఎమ్మెల్సీ సీటు ను ఎంఐఎం ఏకగ్రీవంగా ఎగురేసుకుపోతుందని భావించిన రాజకీయ వర్గాలు ఇప్పుడు బి జెపి కూడా పోటీలో నిలవడంతో గెలుపు ఎవరిదనేది ప్రధానంగా చర్చ మొదలైంది. హైదరాబాద్‌లో స్థానిక సంస్థ కేటగిరీ ఎమ్మెల్సీలో బిజెపికిగానీ, బిఆర్ఎస్‌కు గానీ పూర్తిస్థాయి లో బలం లేదు. దీంతో వీరు పోటీలో నిలవరనేది ప్రచారం జోరుగా సాగింది. కాంగ్రెస్, ఎంఐఎంలు అవగాహనతో ఎమ్మెల్సీని మరోమారు ఎంఐఎంకు దక్కుతుందని భావిస్తూ వ స్తున్నారు.అయితే, నామినేషన్లకు చివరి రోజు న బిజెపి నామినేషన్ దాఖలు చేయడంతో ఓటింగ్ తప్పనిసరిగా మారింది. ప్రస్తుతం స్థా నిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక సంస్థలు జిహెచ్ఎంసి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులు ఉన్నాయి. కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు జరగనందున సభ్యులెవ్వరూ లేరు. ఇక జిహెచ్ఎంసిలో హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే కార్పోరేటర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. ఇందులో బిజె పి, బిఆర్ఎస్‌లకు ఎంఐఎం పార్టీకన్నా తక్కువగా ఓట్లు ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క కార్పొరేటర్ కూడా లే రు. ఇక ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా రాజ్యసభ కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక్క ఎంపీ ఉ న్నా రు.దీంతో కాంగ్రెస్ పార్టీ పోటీలో లేదు. లోకల్ బాడీ కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ఈ సీటును గెలుచుకునేందుకు బీజెపి రంగంలోకి దిగినట్టు చర్చ మొదలైంది. ఈ ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్, బీజెపిలు అంతర్గతంగా చర్చించుకున్నాకనే బీజెపి పోటీలోకి వచ్చినట్టు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీఆర్ఎస్‌కు హైదరాబాద్ జిల్లాలో కార్పొరేటర్లు 20 మంది, 11 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 31మంది ఉన్నారు. బీజెపి నుంచి 20 మంది కార్పోరేటర్లు, 6 మంది ఎక్స్‌అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 26 మంది బలం ఉంది. ఎంఐఎం పార్టీకి కార్పొరేటర్లు 41 మంది, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా 7 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, ఒక ఎమ్మెల్సీ మొత్తం ఓటర్లు 50 మంది ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్స్ అఫిషియో సభ్యులు 5 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓటింగ్ జరిగితే ఎంఐఎం గెలవడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే, బీజెపి పోటీకి దిగడంతో ఒక్కసారిగా రాజకీయ సమీకరణలు మారాయి. మొత్తం ఓటర్లుగా 112 మంది ఉండగా ఇందులో కార్పొరేటర్లు 81 మంది, ఎక్స్ అఫిషియో సభ్యులు 31 మంది ఉన్నారు. అభ్యర్థి గెలవాలంటే 57 ఓట్లు రావాల్సి ఉంది. ఇటు ఎంఐఎంకు 50 మంది ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 6 మంది ఉండటంతో ఈ రెండు పార్టీలు ఈపాటికే అవగాహనతో ఉన్నట్టు ప్రచారంలో ఉంది. కాంగ్రెస్, ఐఎంఎంలు కలిస్తే 56 ఓట్లు, బీజెపి బీఆర్ఎస్‌లు కలిస్తే 56 ఓట్లు రావడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే, కొందరు కార్పొరేటర్లు బీఆర్ఎస్, బీజెపిల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన విషయం తెలిసిందే.ఎమ్మెల్యే కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు ఉ న్న బీజెపి పోటీకి దిగలేదు. కానీ, ఇప్పుడు స్థానిక సంస్థల కోటాలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలంటే 57 ఓట్లు కావాల్సి ఉండగా.. 25 మంది ఓటర్లున్న బీజెపి పోటీలోకి దిగడం రాజకీయ వర్గాలను కాస్తంత ఆలోచనల్లోకి నెట్టేసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో బీజెపి చర్చించిన అనంతరమే బీజెపి పోటీలోకి వచ్చినట్టు, ఈ రెండు పార్టీల ఓట్లను లెక్కించుకుని మరీ రంగంలోకి చేరినట్టు తెలుస్తుంది. ఈ రెండు పార్టీలు కలిస్తే ఓట్లు 56గానూ ఉన్నాయి. అయితే, ఆ రెండు, ఈరెండు పార్టీల బలాబలాలు మాత్రం సమంగా కనిపిస్తున్నాయి. ఏ పార్టీ ఓట్లు క్రాస్ జరుగుతాయనేది ఆసక్తికరంగా మారింది.ప్రతిష్టాత్మకంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలో ఇరు పార్టీలకు క్రాస్ ఓటింగ్ బెంగపట్టుకుంది. పార్టీ విప్ జారీచేసినా.. సభ్యులు ఎవరికి ఓటు వేస్తారనేది సందేహాన్ని రేకెత్తిస్తుంది.

**వరీ మీర్జా రియాజ్ ఉల్ అసన్**

మీర్జా రియాజ్ ఉల్ అసన్ 2019లోనే ఎమ్మెల్సీ ఎన్నికయ్యారు. కానీ ఆ పదవి 2023తోనే ముగిసింది. అందుకే ఇప్పుడు మరో ఛాన్స్ ఇస్తున్నారు. ఆయన 2009లో నూర్ ఖాన్ బజార్, 2016లో డబిర్‌పురా కార్పొరేటర్‌గా విజయం సాధించారు.

ఎవరీ గౌతమ్‌రావు? ఆయన్ని రాజాసింగ్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

బీజేపీ తరఫున పోటీ చేస్తున్న గౌతమ్‌రావు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. ఎప్పటి నుంచో పార్టీకి పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి పని చేస్తున్నారు. ఆయన పనిచేశారు. అభ్యర్థిగా గౌతమ్ రావును ప్రకటించడంపై ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడుతున్నారు. కిషన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన పార్లమెంట్ నియోజకవర్గానికే పదవులు ఇస్తున్నారని మిగతా బీజేపీ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గులాంగిరీ చేసేవాళ్లకే పదవులు కట్టబెడుతున్నారని ఆసంతృప్తి వ్యక్తంచేశారు.

**నెల రోజుల క్రితమే బీజేపీ తీన్ మార్**

నెల రోజుల క్రితం జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేరుగా రెండింటిని కైవశం చేసుకున్న బీజేపీ మరో స్థానంలో మద్దతుదారుణ్ని గెలిపించుకుంది. ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. బిజెపి నేతలు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి ఈ రెండు స్థానాల్లో ఘన విజయం సాధించారు. ఉమ్మడి వరంగల్- నల్గొండ- ఖమ్మం టీచర్ నియోజకవర్గంలో బీజేపీ మద్దతు పలికిన పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి ఎంగిలి శ్రీపాల్ రెడ్డి కూడా గెలుపొందదారు.

# పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయను : అన్నామలై

చెన్నై : తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటునట్టు అన్నామలై ప్రకటన చేశారు. మరోసారి తాను అధ్యక్ష పదవి రేసులో ఉండబోనని ప్రకటించారు. అందరితో చర్చించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారని అన్నారు. తమిళనాడు బీజేపీలో చాలామంది సమర్థులపై నేతలు ఉన్నారని అన్నారు. గత కొంతకాలంగా అన్నామలైని బీజేపీ అధ్యక్ష పదవి నుంచి హైకమాండ్ తొలగిస్తుందని ప్రచారం జరుగుతోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సిద్ధమవుతోంది. అన్నాడీఎంకేతో పొత్తు కోసమేయ అన్నామలైని పార్టీ అధ్యక్ష పదవి నుంచి మారుస్తునట్టు ప్రచారం జరుగుతోంది. రెండు పార్టీల మధ్య పొత్తుకు అన్నామలై ఆటంకంగా మారారన్న వార్తలు వచ్చాయి. దీంతో తాను అధ్యక్ష పదవి నుంచి తప్పుకునేందుకు రెడీగా ఉన్నట్టు అన్నామలై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇచ్చారు.ఢిల్లీలో అమిత్‌షాతో అన్నాడీఎంకే నేత పళనిస్వామి భేటీ తరువాత తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. బీజేపీకి అన్నాడీఎంకే దగ్గరవుతున్న సంకేతాలు స్పష్టంగా వచ్చాయి.


అయితే పళనిస్వామి, అన్నామలై ఇద్దరు కూడా గౌండర్ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే దీంతో సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని అన్నామలై స్థానంలో కొత్త నేతను నియమించాలన్న ఆలోచన బీజేపీ హైకమాండ్‌కు వచ్చింది. ఇద్దరు కూడా కొంగు నాడు ప్రాంతంలో పట్టున్న నేతలే.. కాకపోతే పళనిస్వామి ఎన్డీఏ కూటమి సీఎం అభ్యర్థిగా త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి.అన్నామలై తీరుతోనే 2023లో ఎన్డీఏ కూటమికి అన్నాడీఎంకే దూరమయ్యింది. దివంగత మాజీ సీఎం జయలలితపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో భారీ ఆందోళన చేపట్టారు అన్నాడీఎంకే కార్యకర్తలు. అందుకే తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అన్నామలైని తొలగిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

# ఇంటర్ పేపర్ కరెక్షన్స్‌లో కీలక మార్పులు

హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్ ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ఇంటర్మీడియట్ బోర్డు జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా జవాబుపత్రాల మూల్యాంకనంలో ఈసారి ముందస్తు పునఃపరిశీలన చేయాలని బోర్డు నిర్ణయించింది. సాధారణంగా ఇంటర్ ఫలితాలు వెలువడిన తర్వాత మార్కులు సరిగా రాలేదని, లెక్చరర్లు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆరోపిస్తుంటారు. ఈ నేపథ్యంలో 35 మార్కులు రాని విద్యార్థులకు సంబంధించి జవాబుపత్రాలను చీఫ్ ఎగ్జామినర్, సబ్జెక్టు నిపుణులతో క్షుణ్ణంగా పునఃపరిశీలన చేయించనున్నట్లు బోర్డు వర్గాలు తెలిపాయి. దీంతో విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఉంటుందని వారంటున్నారు. ఏప్రిల్ 10 నాటికి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తికానుంది. ఫలితాలను ఏప్రిల్ చివరి వారంలోగా వెల్లడించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.తెలంగాణలో ఇంటర్ ప్రధాన పరీక్షలు మార్చి 20తో ముగిసిన సంగతి తెలిసిందే. అయితే బ్రిడ్జ్ కోర్సు, అన్ని సబ్జెక్టుల పరీక్షలు మార్చి 25తో పూర్తయ్యాయి. ఇప్పటికే ప్రధాన సబ్జెక్టులకు సంబంధించి జవాబుపత్రాల మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభమైంది. పరీక్షల మొదట్లో ప్రశ్నపత్రాల్లో చిన్నచిన్న తప్పులు దొర్లినా... ఆ తర్వాత అన్ని సబ్జెక్టుల పరీక్షలు సజావుగా జరిగాయి. పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది.రాష్ట్రంలో అగ్రికల్చర్, ఫార్మ, ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన 'టీజీఎప్‌సెట్-2025' పరీక్షలు ఏప్రిల్ 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆ పరీక్షల ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగా... అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేయాలని ఇంటర్ లక్ష్యంగా పనిచేస్తోంది.గతేడాది మార్చి 19 నాటికి ఇంటర్ పరీక్షలు పూర్తికాగా.. ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా దాదాపు అదే తేదీలో ఫలితాలు వెలువడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

మూల్యాంకనం సాగుతోందిలా..

ఇంటర్ పత్రాల మూల్యాంకనం కోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి లోపాలు లేకుండా మూల్యాంకనం ప్రక్రియ చేపట్టనున్నారు. మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాత.. ఫలితాలను విడుదల చేయనున్నారు.తెలంగాణవ్యాప్తంగామొత్తం19 స్పాట్‌వ్యాల్యుయేషన్ కేంద్రాలనుఏర్పాటు చేశారు.దాదాపు 14 వేలమందిసుమారు 60 లక్షల జవాబుపత్రాలనుదిద్దాల్సిఉంటుంది. సమాధాన పత్రాలను పలు స్థాయిల్లో పరిశీలిస్తారు. ఆ తర్వాతే మార్కులను ఖరారు చేస్తారు. రోజుకు ఒక్కో అధ్యాపకుడు 40 సమాధాన పత్రాలను మాత్రమే మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. వారిని అసిస్టెంట్ ఎగ్జామినర్ అంటారు. పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానాలను నిపుణులు మూల్యాంకన ప్రక్రియ కోసం పంపుతారు. వీటి ఆధారంగా అసిస్టెంట్ ఎగ్జామినర్ జవాబుపత్రాలను



పరిశీలించి మార్కులు వేస్తారు. కొన్ని పరిమితుల మేరకు విచక్షణాధికారంతో మార్కులు వేయవచ్చు. తర్వాత ఆ జవాబుపత్రం చీఫ్ ఎగ్జామినర్‌కు వెళ్తుంది. వారు మార్కులను, మూల్యాంకన తీరును పరిశీలిస్తారు.

తర్వాతి దశలో జవాబుపత్రం సబ్జెక్టు నిపుణుల వద్దకు వెళ్తుంది. ఎక్కడైనా పొరపాటు ఉంటే నిపుణులు సరిచేస్తారు. ప్రతీ ప్రక్రియ, ప్రతీ మార్పును చీఫ్ ఎగ్జామినర్ రికార్డు చేస్తారు. ఇన్ని దశలు దాటిన తర్వాత మార్కులు బోర్డుకు వెళతాయి. మూల్యాంకన సమయంలో ఇచ్చిన కోడ్‌ను ఇంటర్ బోర్డ్‌లో డీకోడ్ చేస్తారు. ఆ విద్యార్థి మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.

సాఫ్ట్‌వేర్‌పై ట్రయల్ రన్ చేస్తారు. కొందరు విద్యార్థుల మార్కులను నమోదు చేసి.. సాంకేతిక లోపాలేమైనా ఉన్నాయా.. అని మానవ వనరుల ద్వారా పరిశీలిస్తారు. ఇలా మొత్తం 4 రౌండ్లు ట్రయల్ జరుపుతారు. ఎలాంటి సమస్య లేకపోతే.. తుది దశ ఫలితాలను నమోదు చేస్తారు.

జవాబుపత్రాల మూల్యాంకనం ఇవాళ ప్రారంభమై నెల రోజుల పాటు కొనసాగుతుంది. మే మొదటి వారంలో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది. మూల్యాంకనం ప్రక్రియను ఈసారి ఆధునిక పద్ధతుల్లో చేపట్టబోతున్నారు. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డ్ కార్యాలయానికి ప్రతీ కేంద్రాన్ని అనుసంధానం చేస్తున్నారు.

ఈసారి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. మూల్యాంకనం చేసే అధ్యాపకులు ఏ సమయంలో వస్తున్నారు.. ఎప్పుడు కేంద్రం నుంచి వెళ్తున్నారనే వివరాలను రికార్డు చేస్తారు.

ఎలాంటి ఆరోపణలు, ఫిర్యాదులు లేని అధ్యాపకులనే మూల్యాంకనం కోసం ఎంపిక చేయాలని.. జిల్లా అధికారులకు తెలంగాణ ఇంటర్ బోర్డ్ ఆదేశాలిచ్చింది. ఫస్ట్, సెకెండ్ ఇయర్ కలిపి మొత్తం 9లక్షల 96వేల 971 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. వీరందరి అన్ని సబ్జెక్టులు కలిపి సుమారు 60 లక్షల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాల్సిఉంది.

స్పాట్ వ్యాల్యుయేషన్ జరిగే 19 కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# కిడ్నాప్ కేసులో ఆరుగురు అరెస్ట్

## రెండు కార్లు, 7 సెల్ ఫోన్లు,4 కత్తులు, ప్లాస్టిక్ రోప్, వాటర్ ప్రూఫ్ టేప్ స్వాదీనం

తిరుపతి : కిడ్నాప్ కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేసి రెండు కార్లు, 7 సెల్ ఫోన్లు,4 కత్తులు, ప్లాస్టిక్ రోప్, వాటర్ ప్రూఫ్ టేప్ స్వాదీనం చేసుకున్నారు. అలిపిరి పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీలత కేసు వివరాలు వెల్లడించారు. మార్చి 28,29, కాసరం రాజేష్ కుటుంబం కిడ్నాప్ అయింది. కాసరం రాజేష్ తల్లికి 1.5 కోట్ల ధనం వస్తుందని తెలుసుకున్న తోటి స్నేహితుడు భార్గవ్,అరుణ్ కుమార్ తో కలసి పక్కా ప్లాన్ వేసారు. అనుమానం రాకుండా ఇవ్వవలసిన 24 లక్షల రూపాయలు ఇస్తానని నమ్మబలికి కుటుంబాన్ని పిలిపించి కిడ్నాప్ చేసారు. అయితే, బాధితుడు రాజేష్ కిడ్నాప్ వ్యవహారాన్ని పసిగట్టి, కిడ్నాపర్ల నుండి తిరగబడి అయితే పల్లె వద్ద తప్పించుకొని 100 కు కాల్ చేసాడు. అప్రమత్తమైన కిడ్నాపర్లు చిత్తూరు వద్ద రాజేష్ తల్లిని వదిలిపెట్టి, కుటుంబాన్ని మరొక చోట వదిలేసి పారిపోయారు. బాధితుడు రాజేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కిడ్నాపర్లను రేణిగుంట-కడప మార్గంలోని కుక్కల దొడ్డివద్ద అరెస్టు చేశారు. నిందితులు జీవకోనక చెందిన సంగీతం భార్గవ్, తిమ్మినాయుడుపాలెం పంచాయతీ కి చెందిన వట్టి కుంట అరున్ కుమార్, .శ్రీకాళహస్తి మండలం, జోగరాజుపల్లి గ్రామంకు చెందిన దామతోటి సాయి కుమార్, రేణిగుంట మండలం , తిమ్మయ్య గుంట గ్రామం కు చెందిన బలిపాకు మణికంఠ, . ఏర్పేడు మండలం, ఇసుకతగేలి హరిజనవాడ కు చెందిన చీరాల ప్రకాష్, పెళ్లకూరు మండలం,చిల్లకూరు హరిజనవాడ కు చెందిన సిరియల గణేష్. కిడ్నాపర్ల వద్ద మత్తును కలిగించే ఇంజక్షన్లు ఉన్నట్లు గుర్తించాం. ఈ కిడ్నాప్ వ్యవహారంలో మత్తు ఇంజక్షన్లు వినియోగించలేదు. అరుణ్ కుమార్ పై ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో మర్డర్ కేసు, వారణాసి ఎటిఎం కేసు, రామకుప్పం,సంబేపల్లి లో కిడ్నాప్ కేసులు వున్నాయి. భార్గవ్ పై ఈస్ట్ పోలీస్ స్టేషన్ లోమర్డర్ కేసు, రామకుప్పం కిడ్నాప్ కేసు వుంది. సాయికుమార్ పై దొంగతనం కొట్లాట కేసులు ఉన్నాయి. అరెస్టు చేసిన వారిని రిమాండ్ పంపుతున్నాం. కస్టడీకి తీసుకొని మరింత లోతుగా విచారణ చేస్తామని ఆమె వెల్లడించారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ

# మార్గదర్శకంగా నిలవాలి

### - ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల : సమానత్వం,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంచినీళ్ల భావి చౌరాస్తా సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్,అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత, వివిధ శాఖ అధికారులు, పురప్రముఖులు,దళిత సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన అందించిన మహనీయుడని అన్నారు. 1908 ఏప్రిల్ 5 న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రిగా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు.రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా.బి.ఆర్.అంబేద్కర్ గారి తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఆయన అన్నారు.ఆనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత మాట్లాడుతూ ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని తెలిపారు. చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,మాజీ మున్సిపల్ కమిషనర్ విజయలక్ష్మి, ఆర్డీవో మధుసూదన్, డిఎస్పి రఘు చందర్,మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, వివిధ శాఖ అధికారులు , జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్,ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ,వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణ జగ్జీవన్ రామ్::**

స్వాతంత్ర్య సమరయోధులు,సంఘ సంస్కర్త, సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కొనియాడారు. భారత మాజీ ఉవ ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్ రామ్ గ భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ అన్నారు. ఆ మహనీయులను స్మరిస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమర యోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డిఎస్పి సురేష్ ,డీసీఆర్బీ,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరీఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,వేణు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

**సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి**

తెలంగాణ ఆల్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత 4వ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను నిర్వహించారు. సంఘ జిల్లా కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 9 మంది నిరుపేదలకు గొడుగులు,పాదరక్షలు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1991 లో భారత ప్రభుత్వం తపాల బిళ్ళ మీద బాబూ జగ్జీవన్ రామ్ ఫోటో పెట్టి గౌరవించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్ రావు,నాయకులు ఎండి.ఇక్బాల్, యాకూబ్ హుస్సేన్,సింగం గంగాధర్,పుప్పాల నర్సింగరావు, కస్తూరి శ్రీ మంజరి,గంగం జలజ,సింగం పద్మ, జిల్లా,డివిజన్,మండల,గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి విడుదల రజనిపై కేసు

## ఐపీసీ సెక్షన్ 386ని చేర్చు

అమరావతి : విజిలెన్స్ తనిఖీల పేరుతో స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి సొమ్ము వసూలు చేసిన కేసులో మాజీ మంత్రి విడదల రజిని, తదితరుల పై పదేళ్ల వరకు జైలుశిక్షకు వీలున్న ఐపీసీ సెక్షన్ 386ని చేర్చినట్లు ఏజీ దమ్మాల పాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు.పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి 2.20 కోట్లు వసూలు చేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం రజిని, ఆమె మరిది గోపి పిటిషన్లు వేశారు.కేసు నమోదు వెనుక రాజకీయ కారణాలున్నాయిని పిటిషనర్ల న్యాయవాదులు వాదించారు. విజిలెన్స్ విచారణకు పిటిషనర్లు సహకరించారని బెయిలు మంజూరు చేస్తే దర్యాప్తునకు అవరోధం కలగదని చెప్పారు. ఏజీ వాదనల కోసం విచారణ ఈనెల 8కి వాయిదా పడింది. 2020 సెప్టెంబర్ 4న పల్నాడు జిల్లా యడ్ల పాడు మండలం విశ్వనా థుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌ను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, మూయించ కుండా ఉండాలంటే ఎమ్మెల్యేని కలవాలని హుకుం జారీ చేశారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని కార్యాలయానికి వెళ్లి కలిశారు. తన నియోజకవర్గ పరిధిలో వ్యాపారం నడవాలంటే అడిగినంత డబ్బులి వ్వాల్సిందేనని, మిగతా విషయాలు తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారితో చెప్పారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5 కోట్లు డిమాండ్ చేశారు.ఆ తర్వాత ఆరు రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజి లెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి - ఆర్‌వీ ఈవోగా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా భారీ బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లి హడావుడి చేశారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే జాషువా విచారణకు వెళ్లారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి ఈ దాడుల సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక సిద్ధం చేశారు. ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం వాటిల్లిందనేది అందులో లేదు. ఈ నివేదిక డీజీకీ సమర్పించలేదు.అప్పట్లో ఈ సోదాల్లో పాల్గొన్న మిగతా అధికారులను ఏసీబీ విచారించగా ఆ తర్వాత విచారణ ఏమైందో కూడా తెలియదని వాంగ్మూలాలి చ్చారు.

# అనిల్ యాదవ్ గాయబ్



నెల్లూరు : నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఎక్కడా..? వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా ఉన్న నేత ఎప్పుడెందుకు సైలెంట్ అయ్యారు. పార్టీకి దూరంగా ఉంటున్నారా.. క్యాడర్‌కి కటీఫ్ చెప్పేశారా. నో పాలిటిక్స్.. ఓన్లీ బిజినెస్ అంటూ అనిల్ తిరుగుతున్నారనే గాపిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. పార్టీలో నెంబర్-2 గా వ్యవహరించిన వారు సైతం పక్కకు తప్పుకున్నారు. ఇదే క్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఎక్కడ అనే క్వశ్చన్ ఏపీ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది.మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అంటే ఫైర్ బ్రాండ్. ఆయన అధికారంలో ఉన్నప్పుడు మైక్ పట్టుకుంటే అంతే సంగతీ.. ఆయన అగ్రెసివ్‌నెస్‌కి సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. ఎవరైనా తమ పార్టీ అధినేత జగన్‌ను విమర్శిస్తే.. అనిల్‌కుమార్ యాదవ్ మైకాసురుడైపోయేవాడు. అనిల్ వరుస కౌంటర్లతో రాజకీయాన్ని హీటు పుట్టించేవారు. కానీ ఇప్పుడు అనిల్ అడ్రెస్ కూడా తెలియడం లేదనే గాసిప్స్ నెల్లూరు పాలిటిక్స్‌లోచక్కర్లు కొడుతున్నాయి.వైసీపీ అధినేత జగన్‌కు వీర విధేయుడుగా పేరు తెచ్చుకున్న అనిల్ కుమార్ యాదవ్.. అనూహ్యంగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. కార్పొరేటర్‌గా ఉన్న తన బాబాయ్ చనిపోవడంతో ఆ స్థానానికి జరిగిన బైఎలెక్షన్‌లో పోటీ చేసి విజయం సాధించారు అనిల్. ఆ తర్వాత 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2019లలో వైసీపీ నుంచి నెల్లూరు సిటీ తరఫున నెగ్గిన అనిల్ కుమార్ తన ఫైర్ బ్రాండ్ ఇమేజ్ తోనే పార్టీలో పలుకుబడి సాధించారు. ఆయన 2014 నుంచి 2019 మధ్య అసెంబ్లీ లోపలా బయటా వైసీపీ తరఫున గట్టిగానే వాయిస్ వినిపించారు. ఇక 2019లో ఆయనకు జగన్ మార్క్ సామాజిక సమీకరణలతో మంత్రి పదవి దక్కింది. అనిల్ కుమార్ యాదవ్ బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో కొందరు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలు దూరంగా ఉండేవారు. దీంతో రెడ్ల ఎమ్మెల్యేలు, అనిల్ మధ్య గ్యాప్ పెరిగింది. దీంతో జిల్లాకు చెందిన పలువురు నేతలు ఆయనకు దూరమయ్యారు. మూడేళ్ల తర్వాత అనిల్ కుమార్ స్థానంలో కాకాని గోవర్ధన్ రెడ్డికి మంత్రి పదవి దక్కింది. అప్పటి నుంచి జిల్లాలో పార్టీ నేతలు.. అనిల్‌కు మధ్య అంతరం మరింత తీవ్రమైందిఈ సమయంలో జిల్లాలో తెల్లరాయి తవ్వకాలు.. అమ్మకాలకు సంబంధించి అనిల్‌కు బాధ్యతలు అప్పగించడంపై వైసీపీ నేతలు? పార్టీ అధిష్టానం దగ్గర తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారట. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు సిటీ నుంచి తప్పించి నరసరావుపేటకు షిఫ్ట్ చేశారు. దీంతో అనిల్‌ను జిల్లా నుంచి పంపించేశామని?అప్పట్లో కొందరు వైసీపీ నేతలు పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. అప్పుడు అయిష్టంగానే అనిల్ ఎంపీగా పోటీ చేసినట్లు ప్రచారం ఉంది. అందుకే ఓడిపోవడంతో పొలిటికల్ గా సైలెంట్ అయినట్లు నెల్లూరులో గుసగుసలు వినిపిస్తుంటాయి.అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేటకు షిఫ్ట్ అయినా.. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ సీటును మాత్రం తన అనుచరుడైన ఖలీల్ అహ్మద్ ఇప్పించుకున్నారు. ఈ నిర్ణయంపై అప్పటి వైసీపీ నేత? వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆ తర్వాత అనిల్ ఓడిపోవడం, వైసీపీ ప్రభుత్వం గద్దె దిగిపోవడంతో ఆయన సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆయన ప్లేస్‌లో నెల్లూరు సిటీ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది పార్టీ హైకమాండ్. అనిల్ కుమార్ యాదవ్ టచ్‌లోకి రాకపోవడంతో ఆయన వర్గీయులంతా ఇప్పుడు చంద్రశేఖర్ రెడ్డితోనే ఉంటున్నారు.ప్రస్తుతం అనిల్‌కుమార్ యాదవ్ తన బిజినెస్‌లను చూసుకుంటున్నారట. అప్పుడప్పుడు నెల్లూరు సిటీకి వస్తున్న అనిల్.. అత్యంత సన్నిహితులనే కలుస్తున్నారట. తన రాజకీయ విరామమం టెంపరరీ మాత్రమేనని సన్నిహితులకు చెప్పి వెళ్తున్నారట అనిల్. అప్పుడు చంద్రశేఖర్ రెడ్డి చేపట్టే కార్యక్రమాల్లోనే మెరుస్తున్నారు. మొత్తానికి రాజకీయాలకు దూరంగా ఉంటున్న అనిల్ భవిష్యత్‌లో ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్తారనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది

# బెయిల్ ప్రదక్షిణలు

విజయవాడ : ఏపీలో వైసీపీ నేతలకు అరెస్ట్ భయం పట్టుకుందా.. ఒక్కో శాఖలో జరిగిన తప్పులను తోడుతున్నారా.. తాజాగా లిక్కర్ స్కామ్ అలిగేషన్స్ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇదే కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సీఐడీ విచారణ వేగవంతం చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఇటు మరో మాజీ మంత్రి కాకాణి సైతం పోలీసులకు చిక్కకుండా దోబూచులాడుతున్నారట. ఏపీలో వైసీపీ నేతలను అరెస్ట్ భయం వెంటాడుతోందనే టాక్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను వెతికే పనిలో పడింది కూటమి సర్కార్. ఏ నాయకుడు ఏ చిన్న తప్పు చేసినట్టు ఆధారం దొరికినా వదిలిపెట్టడం లేదు. కూపీలాగి జైల్లో కూర్చోబెడుతోంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నుంచి మొన్న పోసాని కృష్ణమురళి వరకు ఇదే తంతూ జరిగింది.తాజాగా ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీలో వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి సర్కార్ మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తోంది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేసిందని ఆరోపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని లెక్కలు బయటపెడుతోంది.అయితే మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుసుకునేలా ఉందనే ప్రచారం ఇప్పుడు ఊపందుకుంది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే.దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిని విచారించారు. ఆయన ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దీంతో తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు కసిరెడ్డి. విచారణ జరిపిన న్యాయస్థానం కసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అంటూ ఒకప్పటి వైఎస్సార్సీపీ ఎంపి విజయసాయిరెడ్డి కూడా ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈకేసులో సీఐడీ వేగం పెంచుతుందనే అంచనాలు నెలకొన్నాయ్.గత ప్రభుత్వ హయాంలో భారీగా లిక్కర్ స్కామ్ జరిగిందని.. ఇది ఢిల్లీకంటే చాలా పెద్దదని టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో ప్రకటించడం..తర్వాత హోంమంత్రి అమిత్‌షాని కలవడం కూడా గుర్తుండే ఉంటుంది. తన దగ్గరున్న ఆధారాలను కూడా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకి వివరించారు. ఈ పరిణామాలన్నీ కూడా సీఐడీ దూకుడుకు దోహదపడేలా ఉన్నాయి.ఇదిలా ఉంటే మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సైతం అరెస్ట్ భయంపట్టుకుదని ప్రచారం ఏపీ పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతోంది. నెల్లూరు క్వార్జ్ అక్రమ తరలింపు కేసులో విచాణకు రావాలని మూడు సార్లు పోలీసులు నోటీసులు ఇచ్చినా.. ఆయన విచారణకు రావడం లేదు. విచారణ మాట పక్కన పెడితే అసలు కాకాణి పోలీసులకు అందుబాటులోకి రావడం లేదు.సోషల్ మీడియాలో మాత్రం తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని పోస్టులు పెడుతున్నారు. మరోసారి కార్యకర్తలకు ఫోన్ చేసి తాను నెల్లూరులోనే ఉన్నట్లు చెబుతున్నారట. ఇలా కాకాణి ఎక్కడ ఉన్నారో క్లారిటీ ఇవ్వకుండా పోలీసులతో దోబూచులాడుతున్నారని పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తున్న టాక్.ఏది ఏమైనా కొందరు వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. మరికొందరు నేతలు మాత్రం విచారణకు పిలిచినా రాకుండా తిరుగుతున్నారు. భవిష్యత్‌లో ఏపీలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది

# అలేఖ్య పికిల్స్ పై మీమ్స్..

రాజమండ్రి : మాట తూటా లాంటిది. ప్రతి మాట ఆలోచించి మాట్లాడాలి. కొన్ని మాటలు జీవితం మీద కోలుకోలేని దెబ్బ తీస్తాయి. ప్రస్తుతం అలేఖ్య చిట్టీ పికెల్స్ వ్యవహారం ఇలాగే ఉంది. ధర ఎక్కువ అన్న పాపానికి నోటికి వచ్చినట్లుగా మాట్లాడ్డం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. మగాళ్లను పర్సనల్ గా టార్గెట్ చేయడం, ఆడాళ్లను పాచి పని చేసుకోవాలంటూ కించపరచడంపై మండిపడుతున్నారు. ఇంత కాలం ఆమె తన వ్యాపారాన్ని ఏ నెటిజన్స్ మీద ఆధారపడి నిర్వహించిందో, ఇప్పుడు అదే కస్టమర్స్ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. అసలు ఏం జరిగిందో అలేఖ్య అక్క సుమ, చెల్లి రమ్య వివరణ ఇచ్చినప్పటికీ నెటిజన్లు లైట్ తీసుకుంటున్నారు. వాళ్లు చెప్పే మాటల్లో పసలేదని కొట్టి పారేస్తున్నారు.ఇక అలేఖ్య తన పచ్చళ్ల వ్యాపారాన్ని విస్తరించుకునేందుక చీప్ ట్రిక్స్ ప్లే చేసిందనే విమర్శలు ఉన్నాయి. అదేదో మహేష్ బాబు సినిమాలో తమన్నా ఫ్యామిలీ అమ్మే స్వీట్స్ తింటే లోకంలో లేని లాభాలు కలిగినట్లు.. అలేఖ్య పికెల్స్ తిన్న వారికి ఏకంగా ప్రెగ్నెన్సీలు రావడం, పెళ్లిళ్లు కుదరడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. తన బిజినెస్ ను పెంచుకునేందుకు కొంత మందికి డబ్బులు ఇచ్చి ఫేక్ కామెంట్స్ పెట్టించుకుంటుందని పలువురు విమర్శిస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా రెండు కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. “మీ రొయ్యల పచ్చడి తిన నా భార్యకు గర్భం వచ్చింది. స్వచ్ఛమైన నాన్ వెజ్ ఊరగాయలు అందిస్తున్న అలేఖ్య పికెల్ వారికి ధన్యవాదాలు” అని ఓ వ్యక్తి కామెంట్ చేశాడు. దీనికి అలేఖ్య సిస్టర్ రమ్య “రియల్లీ?? కంగ్రాట్స్, సో హ్యాపీ ఫర్ యు” అంటూ రిప్లై ఇచ్చింది. అటు మరో కస్టమర్ “మీ పికెల్ తిన్న వెంటనే మా చెల్లికి పెళ్లి ఫిక్స్ అయ్యింది మేడం. అందరూ అలేఖ్య చికెన్ పికెల్స్ కొనండి” అని కామెంట్ పెట్టింది. ఈ కామెంట్స్ నెట్టింట తెగ వైరల్ అయ్యాయి.ఇక ఈ కామెంట్స్ ను చూసి నెటిజన్లు, మీమర్స్ ఓ రేంజ్ లో కామెంట్స్ పెట్టారు. వారి కామెంట్స్ ను షేర్ చేస్తూ.. కొంత మంది ఫన్నీగా కామెంట్స్ పెడుతుంటే, మరికొంత మంది వెకిలిగా కామెంట్స్ చేస్తున్నారు. “రొయ్య పచ్చడి తింటే ప్రెగ్నెన్సీ వచ్చిందా? అంటే రొయ్య కడుపు చేసిందా?” అంటూ ప్రశ్నిస్తున్నారు. “రొయ్య పచ్చడి తిని గర్భం వచ్చిందంటే.. తొమ్మిది నెలల తర్వాత రొయ్య పుడుతుందేమో?” అని మరికొంత మంది ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. “మీద దగ్గర మ్యాటర్ లేకపోయినా, మీ భార్య ప్రెగ్నెంట్ కావాలంటే.. ఆలేఖ్య చిట్టి పికెల్స్ నుంచి రొయ్యల పచ్చడి ఆర్డర్ పెడితే సరిపోతుంది” అని మరో వ్యక్తి కామెంట్ చేశాడు. అటు అలేఖ్య చిట్టి పికెల్స్ చికెన్ పచ్చడి తిన్న వెంటనే తన చెల్లికి పెళ్లి ఫిక్స్ అయ్యిందన్న కామెంట్ పైనా నెటిజన్లు జోరుగా ట్రోల్స్ చేస్తున్నారు.

అసలేం జరిగిందంటే... మనం పడే కష్టం.. చిన్న తప్పుతో తుడిచిపెట్టుకుపోతుంది. ప్రస్తుతం అలేఖ్య పికిల్స్ పరిస్థితి అలాగే ఉంది. ఆమె తన నాన్ వెజ్ పచ్చళ్ల వ్యాపారాన్ని ఈ స్థాయికి తీసుకురావడానికి ఎంతో కష్టపడింది. సోషల్ మీడియా ద్వారా తన వ్యాపారాన్ని సక్సెస్‌ఫుల్‌గా సాగిస్తోంది. అయితే, సోషల్ మీడియా మనల్ని ఎంత పైకి ఎత్తుతుందో.. అంతే త్వరగా మనల్ని కింద పడేస్తుంది. పొగిడిన వాళ్లే తిట్టే పరిస్థితి వస్తుంది. మొన్నటి వరకు అమ్మాయిలకు ఆదర్శంగా నిలిచిన అలేఖ్య.. తన ఆగ్రహాన్ని.. నోటిని అదుపులో పెట్టుకోలేకపోవడం వల్ల భారీ మూల్యమే చెల్లిస్తోంది. చివరికి తన వ్యాపారాన్ని మూసేయాల్సిన పరిస్థితికి వచ్చింది.కస్టమర్‌పై ఆమె బూతులతో నోరుపాడేసుకోవడం వల్ల.. సోషల్ మీడియాలో విపరీతమైన నెగిటివిటీని ఎదుర్కొంటోంది. ఇప్పటికే అలేఖ్య అక్క సుమి (సుమ) ఆ బూతులు తిట్టింది తాను కాదని క్లారిటీ ఇచ్చింది. తాజాగా అలేఖ్య చెల్లి రమ్య కూడా క్లారిటీ ఇచ్చింది. ఆ బూతులు తిట్టింది తన అక్క అలేఖ్య అని చెబుతూ వీడియో రిలీజ్ చేసింది. ఇంతకీ ఆమె ఈ వీడియోలో ఏం చెప్పిందంటే..?అసలు ఏం జరిగిందో తెలియకుండా చాలా మంది సోషల్ మీడియాలో తమను తిడుతున్నారని రమ్య ఆవేదన వ్యక్తం చేసింది.“అలేఖ్య చిట్టీ పికెల్స్ ఆడియో బయటకు వచ్చింది. చాలా కాంట్రవర్సీ అవుతోంది. న్యూస్ ఛానెల్స్ లో, మీమర్స్ బాగా వైరల్ చేస్తున్నారు. అసలు ఏం జరిగింది? అనేది నేను చెప్పాలి అనుకుంటున్నాను. ఒక ఆడపిల్ల అంత దారుణంగా బూతులు ఎలా తిడుతుంది? అని చాలా మంది అంటున్నారు. దానికి కారణం ఏంటని ఎవరూ ఆలోచించడం లేదు. వన్ సైడ్ గా ఆలోచించి జడ్జ్ చేస్తున్నారు. మాకు రోజు వందల కొద్దీ మెసేజ్ లు చాలా బ్యాడ్ గా వస్తున్నాయి. చాలా మంది పచ్చి బూతులు తిడతారు. వాటిని డిలీట్ చేస్తాం. కొంత మందిని బ్లాక్ చేస్తాం. కానీ, ఆడియో విషయంలో పొరపాటు జరిగింది. మా అక్కను తిట్టిన వ్యక్తికి పెట్టాల్సిన మెసేజ్ పొరపాటు వేరే అబ్బాయికి పెట్టింది. దాన్ని వెంటనే డిలీట్ చేసింది. కానీ, అతడు దాన్ని తనకే పంపించారు అని సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ విషయం ముందే చెప్దాం అనుకున్నాం. కానీ, మా వాట్సాప్ కు 35 వేల మందికి పైగా రిపోర్ట్స్ కొట్టారు. వాట్సాప్ ఓపెన్ కాలేదు. అందుకే స్పందించలేకపోయాం. మేం బ్యాడ్ మెసేజ్ చేసిన వ్యక్తికి సారీ చెప్పాం. అతడికి, అతడి కుటుంబ సభ్యులకు కూడా క్షమించమని అడిగాం. పొరపాటుగా మెసేజ్ పెట్టడం వల్లే ఈ వివాదం చెలరేగింది” అని చెప్పుకొచ్చింది.ఇక సోషల్ మీడియా ద్వారా ఎంతో నెగెటివిటీ ఎదుర్కొన్నట్లు రమ్య చెప్పుకొచ్చింది. “చాలా మంది పర్సనల్ గా బూతులతో అటాక్ చేశారు. వారి మీద కేసులు పెట్టాలి అనుకున్నాం. కానీ, యువకుల జీవితాలను ఇబ్బందుల్లో పెట్టకూడదని కేసులు పెట్టలేదు. మమ్మల్ని మరీ దారుణంగా తిట్టే వాళ్లను చాలా మందిని బ్లాక్ చేశాం. మరీ కోపం కలిగిస్తే ఎవరైనా తిడతారు. మా అక్క కూడా అలాగే తిట్టింది. మేం ముగ్గురం అమ్మాయిలం. మాకు చెప్పుకోవడానికి ఎవరూ లేరు. మా నాన్న చనిపోయినప్పుడు కూడా కొంత మంది బూతులు తిట్టారు. మా అమ్మానాన్నలను తిడితే తట్టుకోలేకపోయాం. ఎవరైతే మా అక్కను టార్గెట్ చేసి తిట్టారో, వారిని మాత్రమే తను తిట్టింది.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించాలానే సంకల్పంతో రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా అన్నారు. మంగళవారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట వద్ద ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇమాంపేట, కేసారం కాసర బాధ టేకుమట్ల ఎండ్లపల్లి బాలెంల ధాన్యం కొనుగోలు కేంద్రం తో పాటు ఎన్ డిసిఎం ఎస్ ఆధ్వర్యంలో టేకుమట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించుకోని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,320, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2,300 మద్దతు ధర ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. పది సంత్సరాల పాలనలో బిఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధి ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా తో పాటు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తమ దృష్టికి తీసుకువస్తే తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. అదే విధంగా నిరుపేదలు సైతం ఉన్నత వర్గాలు తినే సన్న బియ్యం తినిపించాలనే సంకల్పం తో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించటం జరుగుతుందన్నారు.

ఈకార్యక్రమంలో డైరెక్టర్ బాలకృష్ణ, ఏపిఎం రణపంగి వెంకయ్య, సిసి సైదులు, ఏఈఓ స్వాతి, కార్యదర్శి జోష్న, డైరెక్టర్ తిరుమల రావు, కుంచం అంజయ్య, వాంకుడోత్ బాలాజీ, ఉపేందర్, నకిరెకంటి సతీష్, గోపాల్ రెడ్డి, చింత శ్రీను, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, కర్ణాకర్ రెడ్డి, ధర్మానాయక్, గుండా ఉదయ్, దాసరి శ్రీను, సూరారపు రమేష్, గైని వెంకన్న, ఐకేపి సెంటర్ల నిర్వాకులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



హైదరాబాద్, నాంపల్లి క్రిమినల్ కోర్టుకి చెందిన న్యాయవాది ముజాబ అలీ పై దాడికి నిరసనగా మెట్ పల్లి కోర్టులో న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వృత్తి రీత్య తమ పని తాము చేసుకునే న్యాయవాదులపై అకారణ దాడులు జరగడం శోచనీయం అన్నారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రస్తుత చట్టాల్ని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, కోశాధికారి పడిగెలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, సాంస్కృతిక కార్యదర్శి మెడిచెల్మల సుమలత, మహిళా ప్రతినిధి ఆకుల మానస, ఈసి మెంబర్లు, కట్టా నర్సాగౌడ్, ఓగులపు శేఖర్, మన్నె గంగాధర్, గజ భీంకార్ వెంకటేష్, గురిజెల గోపి, సీనియర్ న్యాయవాదులు వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి, గడ్డం శంకర్ రెడ్డి, ఏలేటి రామ్ రెడ్డి, బోడ లక్ష్మణ్, దయాకర్ వర్మ, దయ్య రాజారం, పుప్పాల రాంభూపాల్, పుప్పాల భానుమూర్తి, బీవి రమణ, బద్దం లక్ష్మా రెడ్డి, వేముల సునీల్ కుమార్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, రాంపల్లి జగన్, బర్ల సంతోష్, నేరెళ్ల శ్రీధర్, ఆకుల ప్రవీణ్,మగ్గిడి హరిభూషన్, వెల్మల స్వప్న రావు, అనిరుద్, వంగ వేణు, సంగం సాగర్, కోల అశోక్, మోరపు చిరంజీవి, చింతకుంట శంకర్ తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం పథకం దేశంలో ఎక్కడా లేదు

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**



సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని రేషన్ లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. సన్న బియ్యం కార్యక్రమం విప్లవత్మకమైన నిర్ణయం అని పేర్కొంటున్నారు. సన్న బియ్యం పథకం దేశంలో ఎక్కడా లేదని కితాభిస్తున్నారు. ఇక నుండి బియ్యం అమ్ముకోం... తింటాం మనీ రేషన్ లబ్ధిదారులు పేర్కొంటున్నారు. జిల్లాలో 991 రేషన్ షాపులు ఉండగా 4 నాలుగు లక్షల 70 వేల రేషన్ కార్డులు ఉన్నాయి. దీంతో వారందరికీ రేషన్ సన్న బియ్యం లబ్ధి చేకూరుతుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ లబ్ధిదారులు ఇళ్లల్లో సహపంక్తి భోజనం చేసి ప్రతిపక్షాలకు, విపక్షాలకు చెక్ పెట్టారు. గత ప్రభుత్వాలు రేషన్ షాపులో దొడ్డు బియ్యం ఇచ్చేవారు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పంపిణీ వ్యవస్థపై దృష్టి సారించి సన్న బియ్యం కార్యక్రమాన్ని హుజూర్నగర్ నియోజకవర్గం లో అట్టహాసంగా ఉగాది రోజున ప్రారంభించారు. దీంతో నల్గొండ జిల్లాల్లో సీఎం రేవంత్ రెడ్డికి అభిమానం వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో ఏ ఒక్కరు ఆకలితో అలమటించకూడదని ఉద్దేశంతో సన్న బియ్యం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వక్తలు సైతం అభిప్రాయపడుతున్నారు. గతంలో రేషన్ షాపుల్లో అమ్మహస్తం పేరుతో తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు ఇచ్చేవారు.మళ్లీ పథకాన్ని అమలు చేసి రేషన్ షాపుల్లో మరిన్ని సరుకులు అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# కేయూ డాక్టరేట్ పొందిన పుల్ల కుమారస్వామి

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల కుమారస్వామి కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా సాధించారు. కాకతీయ యూనివర్సిటీ తెలుగు శాఖ ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 2016 లోనే ఎంఫిల్ పూర్తిచేసిన కుమారస్వామి నాలుగు జాతీయ సెమినార్లలో పాల్గొనటం తో పాటుగా 10 ఆర్టికల్స్ రాశాడు. తెలంగాణ దళిత నవలలు అధ్యయనం 2006 సంవత్సరం నుండి 2016 సంవత్సరం వరకు మధ్యకాలంలోని నవలలను గురించి పరిశోధించి, అధ్యయనం చేసిన గ్రంధాన్ని 2025 సంవత్సరంలో సమర్పించారు.

అందుకుగాను కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ సోమవారం రోజున పుల్ల కుమార స్వామికి డాక్టరేట్ పట్టాను అందజేశారు. విద్యాభ్యాసం మొదలు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసించిన పుల్ల కుమారస్వామి చదువుపై ఆసక్తితోనే, ఉన్నత చదువులు చదవాలనే ఆశయంతో పట్టుదలతో కష్టపడి చదివి కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా సాధించడం తమకెంతో ఆనందం కలగజేసిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# కనీసం మద్దతు ధర కోసం రైతుల ధర్నా

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



ఆరుగాలం పండించిన పంటకు కనీస మద్దతు ధర లేక రైతుల గగ్గోలు పెడుతున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో వరి పంట పండించే రైతులు ఏ విధంగా ఉంటారో అదేవిధంగా రైస్ మిల్లులు కూడా చాలా విస్తరించి ఉన్నాయి.పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలని మంగళవారం మహాతేజ రైస్ ముందు రైతుల ధర్నా చేపట్టారు. రైస్ మిల్లర్స్ సిండికేట్ గా మారి రైతుల ధాన్యాన్ని అతి తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్న పట్టించుకున్న నాథుడు లేడు అని రైతులు వాపోయారు.

# గంజాయి క్రయ.. విక్రయాల ముఠా అరెస్టు

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**




గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయిని కొనుగోలు చేసి సేవించిన మైనర్ బాలుడితో సహ మరో ఆరుగురుని హన్మకొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 180గ్రాముల గంజాయితో పాటు ఒక సెలఫోన్, రెండు ద్విచక్ర వాహ నాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబం ధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితులు భూపాలపల్లి జిల్లాకు చెందిన మోతే మణికంఠ, కోటగిరి రోహిత్‌లు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం నిందితులు ద్విచక్ర వాహనంపై ఒడిషా రాష్ట్రం కల్మీల గ్రామానికి వెళ్ళి అక్కడ నాగరాజు అనే వ్యక్తి వద్ద ఆర కిలో గంజాయి కొనుగోలు చేసారు. కోనుగొలు చేసిన గంజయిలో రోహిత్ కొంత మొత్తాన్ని తీసుకున్నాడు. మిగితా గంజాయిని మరో నిందితుడు మోతే మణికంఠ గంజాయిని విక్రయించేందుకు హనుమకొండకు రావడంతో పోలీసులకు అందిన సమచారం మేరకు మణికంఠను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు మరో నిందితుడు రోహిత్‌తో పాటు గంజాయిని కొనుగోలు చేసిన మైనర్ బాలుడితో పాటు మేకల అవినాష్, శనిగరపు అభిలాష్, కాంతాల రాజిరెడ్డి,ఓదెల అరుణ్‌లను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ఒడిషా చెందిన నాగరాజుతో పాటు, వడ్డెపల్లి ప్రాంతానికి చెందిన తాళ్ళపెల్లి చిన్ను ప్రస్తుతం పరారీలో వున్నారు. నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఎస్.ఐ పరుశురాములు, అడ్మిన్ ఆశోక్‌కుమార్, కానిస్టేబుల్ అనిల్,సతీష్,కిరణ్‌లను ఏసిపి అభినందించారు.

# మహిళా సంఘాల ద్వారా 191 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**వేద న్యూస్, ముస్తాబాద్ :**



యాసంగి (రభి) పంట కొనుగోలులో భాగంగా మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ముస్తాబాద్ మండలంలోని గూడెం,నామాపూర్, పోత్గల్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల్లో అధికంగా మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో సిరిసిల్ల జిల్లా పరిధిలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికి గాను మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాలకు చర్యలు తీసుకుంటు న్నామని, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 42,మెప్మా ద్వారా 6,డిసిఎంఎస్ ద్వారా 1 మొత్తం 240 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.వేసవి కాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.చల్లని త్రాగు నీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,నీడ ఉండేలా చూసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు,టార్పాలిన్ సంచులు,ప్యాడీ క్లీనర్,తేమ యంత్రాలు,వెయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి,డీఆర్డీఓ శేషాద్రి,పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత,తహాశీల్దార్ సురేష్,ఎంపీడీఓ బీరయ్య, అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలి

■ **కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్**

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 59 వార్డులకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. వార్డులలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వాటర్ పైప్లైన్ గ్యాప్స్ ,లీకేజీస్ గుర్తించి వాటిని మరమ్మత్తులను చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ వాటర్ ప్రెషర్ తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటికి నీరు ఎక్కువగా అందించేలా చూడాలని తెలిపారు. నీటి సరఫరా తక్కవగా ఉన్న వార్డ్ లలో ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అల్లే మారుతి ప్రసాద్, మున్సిపల్ డి.ఈలు, ఏ.ఈలు, మిషన్ భగీరథ అధికారులు, వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మిళిత ప్రగతి పట్ల దృష్టి సారించాలి

■ **ఆచార్య శ్రీనివాస రెడ్డి**

**వేద న్యూస్, డెస్క్:**



పునాది స్థాయి ప్రజాస్వామ్యం ఇంకా గగన కుసుమంగానే ఉందని, ప్రజాస్వామ్యంలో ఎంత ప్రగతి సాధించినా అందరినీ కలుపుకోవడంలో మనం వైఫల్యం చెందుతున్నామని, సమ్మిళిత ప్రగతి పట్ల అందరూ దృష్టి సారించాలని అన్నారు. అరోరా బిజినెస్ స్కూల్ డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి. సిటీ కాలేజి పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు ఐసిఎస్ఎస్ ఆర్ సహకారంతో క్షేత్ర స్థాయిలో మహిళల నాయకత్వం సమగ్ర అభివృద్ధి, ప్రభావవంతమైన పాలన, లింగ సమానత్వంపై ప్రభావం, సవాళ్లు" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళల సాధికారిత అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని, మనందరం పితృస్వామ్య వ్యవస్థలో కూరుకు పోతున్నామని, ప్రతి మతంలో ఈ భావనలు ఉన్నాయని, ముందు దీని నుండి బయటపడాలని అన్నారు. ప్రారంభ సభలో గౌరవ అతిథిగా పాల్గొన్న పీర్జాది గూడా కార్పొరేటర్ స్వాతి గౌడ్ మాట్లాడుతూ గతంలో కంటే సమకాలీన సమాజంలో మహిళల పాత్ర పెరుగుతున్నదని అన్నారు. సేవాభావంతో ప్రజలతో నిరంతరం మమేకమవుతూ మహిళలు నాయకులుగా ఎదగవచ్చని అన్నారు. కార్పోరేటర్‌గా తాను ఎదిగిన క్రమాన్ని, చేసిన సేవా కార్యక్రమాలను వివరించడంతో పాటు మహిళలు ధైర్యంగా రాజకీయాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు వెంకటేష్ తమ కీలకోపన్యాసంలో స్థానిక సంస్థల నుండి పార్లమెంటు వరకు మహిళల రాజకీయ ప్రాతినిధ్యం పెరిగితేనే సామాజిక ప్రగతి వేగవంతమవుతుందని అన్నారు. నేటి సాంకే తిక పరిజ్ఞానంతో స్థానిక సంస్థల కార్యాచరణను మెరుగు పరుచుకోవాలంటే ఈ-గవర్నెన్స్, డిజిటల్ గవర్నెన్స్‌ను ఉపయోగించుకోవాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ మాట్లాడుతూ ఈ కాలానికి అవసరమైన,ప్రాసంగికత కలిగిన అంశంపై సదస్సు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రారంభ సభను డా.భాస్కర్ సమన్వయం చేయగా డా.శంకర్ కుమార్, శ్రీమతి శాంతి, డా.శ్రీనివాస్, డా.సుదక్షిణ, డా.భూపాల్, డా.శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# 100 మీటర్లకు.. 15 నిమిషాల జర్నీ..!

**మొదటి పేజీ తరువాయి**

పట్టే పరిస్థితి ఏర్పడింది. దారిలో వెహికల్స్ వెళ్లకుండా సదరు వ్యాపారులు అడ్డుగా ఉంటుండటం పట్ల నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై నగర ప్రజలు కొంతమంది అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ పలుసార్లు సోషల్ మీడియాలో వీడియోలు చక్కర్లు కొట్టినప్పటికీ తమకేమి సంబంధం లేనట్టుగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు వ్యవహరించడం విడ్డూరం. నిత్యం వరంగల్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్‌లోనే ఓ ఎస్ఐ రోడ్డుకు ఇరువైపులా వాహనాన్ని పెట్టి ఒక గంట అటు..ఓ గంట ఇటు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉంటారు. ఆ తనిఖీలు కేవలం తమ టార్గెట్‌ను పూర్తి చేసుకోవడానికి మాత్రమే తప్ప ట్రాఫిక్ అంతరాయాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో కాదని పలువురు ఆరోపిస్తున్నారు. సీకేఎం ఆసుపత్రికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపారస్తులు ప్రతి నెలా ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ వారికి మామూళ్లు పంపిస్తారనే ఆరోపణలు లేకపోలేదు. మనిషి ప్రాణాలతో అది కూడా ఆపదలో ఉన్నపుడు దారి ఇవ్వకుండా రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణల్లో ఉండటమనేది పద్ధతి కాదని, కనీస మానవ ధర్మంగా ఆపదలో ఉన్న వ్యక్తికి వైద్యం అందేలా 'దారి' ఇవ్వడం కోసం ఆక్రమణలకు పూనుకోకూడదని, అధికా రులు సైతం ఈ విషయమై కఠినంగా వ్యవహరించాలని ప్రజలు, నగరవాసులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె ధ్వంసం..!

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి :**



కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ధ్వంసం చేసి జెండా బొంగును ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు. రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలంలోని వట్టిమల్లలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెను ధ్వంసం చేసి ఇనుప బొంగును ఎత్తుకెళ్ళడంతో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ గ్రామాన్ని పర్యటించి వెళ్లిన రోజు రాత్రియే ఈ సంఘటన జరగడంతో గ్రామంలో పలు అనుమానాలకు తావిస్తుంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీ టీవీ ఫుటేజ్ పరిశీలించి కేస్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేను కబ్జా చేయలేదు..!

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఫారెస్ట్ శాఖ వారు జాయింట్ సర్వే నిర్వహించారు. జాయింట్ సర్వే రిపోర్ట్ లో 23మంది రైతులకు సంబందించిన 43.38 ఎకరాల భూమి పట్టా భూమి ఉంది అని తేలింది. అటవీ శాఖ డ్రాఫ్ట్ లో లేని ఈ భూమి పట్టా భూమి అని నిర్ధారించారు. ఈ 23మంది రైతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ బుక్ లు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి ద్వారా జారీ చేసిన పట్టా పాస్ బుక్ లు కూడా ఇచ్చారని, 2017 నుండి ఈ 23 మంది రైతులకు రైతు బందు ద్వారా ఆర్థిక సహాయం కూడా అందుతున్నట్లు వెల్లడించారు. అటవీ శాఖ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రపోజల్ ప్రకారం 3 వేల 750 ఎకరాలు ఉండాల్సిన అటవీ భూమికి జాయింట్ సర్వే రిపోర్ట్ ప్రకారం 3 వేల 955 ఎకరాలు అటవీ శాఖ అధీనంలో ఉంది. దీనిని బట్టి రైతుల పట్టా భూములను కూడా అటవీ శాఖ తమ అధినంలో పెట్టుకొని ఇవి కూడా అటవీ భూములే అని బుకాయిస్తోంది.

రైతులు వారి పట్టా భూములలో పంటలు వేసుకుంటే పంటలకు నష్టం కలిగించడమే కాకుండా హద్దులను చేరిపేస్తున్నారని, పట్టాదారులైన రైతుల పైన కేసులు పెడుతున్నట్లు తెలిపారు. న్యాయ పరంగా, చట్ట పరంగా హక్కులు కలిగిన రైతుల పక్షాన నేను మాట్లాడుతున్నాని వాళ్ళ ప్రతినిధిగా రైతులకు న్యాయం చేయాలన్నదే నా ప్రయత్నమని తెలిపారు.

30 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఒక గుంట భూమి కూడా కబ్జాకు పాల్పడలేదని ఈ రోజు వరకు కూడా ఒక ఆరోపణ లేదు, ఒక పోలిస్ కేసు లేదని స్పష్టం చేశారు. రాజకీయంగా నన్ను ఎదుర్కోలేని వారు నాపై చౌకబారు విమర్శలు చేస్తున్నారని సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య ఇద్దరు అక్కడికి వెళ్లి ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలతో కలిసి మీడియా ముందే వాస్తవాలను ప్రజలకు తెలియజేసిన నేను సహకరించడానికి సిద్దంగా ఉన్నానని పేర్కొన్నారు. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడిన నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్తానని స్పష్టం చేశారు.

పట్టాదారులైన రైతులకు న్యాయం చేయడంతో పాటు అటవీ భూములను కాపాడాల్సిన బాధ్యత నాపై ఉందని అన్నారు. అటవీ భూములను పరిరక్షించడానికి దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హాబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే కూడా ఆధ్వర్యంలో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. పట్టా భూములు కలిగిన రైతులకు అన్యాయం జరగకుండా చూసుకోవడతో పాటు అటవీ భూమిని కాపాడుతనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సభను జయప్రదం చేయాలి

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

ఈనెల 27న జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను జయప్రదం చేయాలని రైతు సమన్వయ సమితి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షురాలు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు లలిత యాదవ్ అన్నారు. 43వ డివిజన్ వినయ్ గార్డెన్ నాయుడు పంపు వద్ద సిల్వర్ జూబ్లీ సభ సన్నాక సమావేశం ఉద్యమకారులు, సీనియర్ నాయకుల అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిధులుగా 43వ డివిజన్ ఇంచార్జ్ లలిత యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 27న జరుగుతున్న సిల్వర్ జూబ్లీ వేడుకలకు డివిజన్ లోని ప్రతి కాలనీ నుండి పార్టీ కార్యకర్తలను పెద్ద సంఖ్యలో తరలించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## గోవుల రక్షణ నిర్మాణ షెడ్డు కూల్చివేయద్దు..!

**వేద న్యూస్, కాజిపేట :**

కాజిపేట వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్‌లో అభయాంజనేయ స్వామి దేవాలయం సమీపంలో స్థానికులు గోవుల రక్షణ కోసం షెడ్డు నిర్మాణం చేపట్టారు. గోరక్ష నిర్మాణంపై స్థానిక కార్పొరేటర్లు మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఏసీపీ రజిత, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ వారి బృందంతో మార్కెట్ లోని గోరక్ష నిర్మాణాన్ని కూల్చివేతకు మార్కెట్లోకి ప్రవేశించగా, మార్కెట్లోని చిరు వ్యాపారులు, స్థానికులు అడ్డు చెప్పడంతో వారు వెనుకకు తిరిగి వెళ్లారని స్థానికులు తెలిపారు. వారు గుడిని, గోవుల రక్షణ కోసం చేపట్టిన షెడ్డు నిర్మాణాన్ని కూల్చివేయడానికి సిద్ధపడ్డారని స్థానికులు వాపోయారు. మున్సిపల్ అధికారులు గోరక్ష నిర్మాణాన్ని కూల్చివేత పైన ఉన్న శ్రద్ధ మిగతా వినతి పత్రాల పైన కూడా చూపాలని, స్థానిక కార్పొరేటర్లు ఒక మూగ జీవాల షెడ్డు కూల్చివేయడంపై కాకుండా డివిజన్ అభివృద్ధి పై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నార్లగిరి రామలింగం, బిక్షపతి, ఏసు , కొమరమ్మ, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**వేద న్యూస్, హన్మకొండ :**

హన్మకొండ సిబిఎస్ఇ శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు.పాఠశాలలో యూకేజీ మరియు 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని, అదేవిధంగా విద్యార్థులు ఇప్పటివరకు ప్రైమరీ విద్యను అభ్య సించి, ఉన్నత తరగతికి వెళ్లడం జరుగుతుందని అన్నారు.కాబట్టి పిల్లలకు ఈ గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారని, కానీ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు యూకేజీ నుంచి ఒకటవ తరగతి వెళ్లే విద్యార్థులకు అదేవిధంగా ఐదవ తరగతి నుండి ఆరవ తరగతి వెళ్లే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక మరుపురాని అనుభవంగా ఉండాలని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య,డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, డీన్ శ్రీరామ్ ప్రసాద్, ప్రైమరీ ఇంచార్జ్ షాహీన్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోర్టుకు సరిగా హాజరు కాని వ్యక్తికి రిమాండ్

**వేద న్యూస్, శాయంపేట:**

కోర్టుకు సరిగా హాజరుకాని వ్యక్తికి నాన్ బెయిలబుల్ వారెంట్ ఇవ్వగా పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టారు. ఎస్ ఐ జక్కుల పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట గ్రామానికి చెందిన వడ్డెపెల్లి మహేందర్ అలియాస్ వీఎం 2022 సంవత్సరంలో భార్యతో గొడవపడిన కేసులో అప్పటి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో నిందితుడు మహేందర్ కోర్టుకు సరిగా హాజరుకాకపోవడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ ఇవ్వగా అరెస్ట్ చేసి మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టారు. దీంతో పరకాల మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంస దుండగులను శిక్షించాలి

**వేద న్యూస్, జగిత్యాల బ్యూరో :**



జగిత్యాల జిల్లా మోరపెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ఏప్రిల్ 6 రోజున రాత్రి పాక్షికంగా ధ్వంసం చేశారు. ఈమధ్య ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. రాజ్యాంగ నిర్మాత,భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు అనుభవించి రాజ్యాంగాన్ని రచించారు.అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలి కానీ వారిపై ఇలా ద్వేషం ఎందుకు వెళ్ళగక్కుతున్నారో అర్థము కావడం లేదు. మేము దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాం.కాబట్టి ఇప్పటికైనా వెంటనే నిందితులను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్ పల్లి మండలాధ్యక్షులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073